GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 8 | సంచిక : 03 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 18.07.2025 | పేజీలు : 3

## సీఎం రేవంత్ రెడ్డికి ఊరట..

### -గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసు కొట్టివేత!



**టి మీడియా, జూలై 17, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. గచ్చిబౌలి పీఎస్‌లో గతంలో ఆయనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును హైకోర్టు కొట్టివేసింది. 2016లో సొసైటీ స్థలాన్ని ఆక్రమించేందుకు రేవంత్ రెడ్డి అతని సోదరు ప్రయత్నించారని పెద్దిరాజు అనే వ్యక్తి గచ్చిబౌలి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పెద్దిరాజు ఫిర్యాదును పరిగనణలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు నాడు రేవంత్ రెడ్డి, అతని సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్యలపై ఎస్సీ, ఎస్టీ నిర్బంధ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. అయతే ఈ కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారరేవంత్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ కేసులో తాజాగా గత నెల 20న ఇరువైపుల వాదనలు కూడా పూర్తయ్యాయి.దీంతో కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఇక తాజాగా జూలై 17 గురువారం ఈ కేసు తుదితీర్పును న్యాయస్థానం వెలువరించింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సంఘటన జరిగిన సమయంలో రేవంత్ రెడ్డి ఘటనాస్థలిలో లేరని దర్యాప్తులో తేలినట్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. అంతేకాకుండా ఫిర్యాదుదారు చేసిన ఆరోపణలకు సరైన సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. కావును రేవంత్ రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేస్తున్నట్టు తీర్పు వెలువరించింది.

## కేసీఆర్ కుటుంబం

# కడుపు నిండా విషం

### సీఎం రేవంత్ రెడ్డి



## తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్రలో పర్యటిస్తా

**టి మీడియా, జులై 17, ఢిల్లీ బ్యూరో :** మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి రాష్ట్రప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని, ఆయన ఇచ్చిన స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

**కిషన్‌రెడ్డితో కలిసి పని చేసేందుకు సిద్ధం**

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. రెండున్నర సంవత్సరాల్లో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని, ప్రణాళికతో ముందుకు రావాలని సూచనలు చేశారు. కిషన్?రెడ్డితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.పరిష్కరించలేని అంశాలపై మళ్లీ చర్చిస్తాం : నిన్నటి ముఖ్యమంత్రుల భేటీలో మూడు అంశాలు పరిష్కారానికి వచ్చాయని రేవంత్ రెడ్డి తెలిపారు. బనకచర్ల సహా అన్ని అంశాలపై అధ్యయన కమిటీని వేశామని, కమిటీ పరిష్కరించలేని అంశాలపై సీఎంలం మళ్లీ చర్చిస్తామని చెప్పారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధించాలనే ప్రతిపాదన ఉందని పేర్కొన్నారు.కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవట్లేదు : ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను ఆయన కుమారుడు, మాజీ మంత్రి కేటీఆర్ అడుగుతున్నారని, కేటీఆర్ కోరికను కేసీఆర్ ఒప్పుకోవడం లేదని సీఎం అన్నారు. సొంత వివాదాలతోనే కేసీఆర్ కుటుంబానికి సరిపోతోందని, కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవట్లేదని తెలిపారు.

**కేసీఆర్‌తోనే చర్చిస్తాను**

కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లాలా?, ఫామ్‌హౌసులకు వెళ్తే సమస్యలెలా పరిష్కారమవుతాయని సీఎం ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఏపీ మంత్రి లోకేశ్‌ను కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారని ప్రశ్నించారు. కేదార్‌తో కలిసి కేటీఆర్ దుబాయిలో డ్రగ్స్ తీసుకున్నారని, డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడన, కేదార్ మరణంపై పూర్తి నివేదిక ఉందని అన్నారు. మద్యంలో కాక్‌టెయిల్ విన్నామి, డ్రగ్స్‌లో కాక్‌టెయిల్ వినలేదని, డ్రగ్స్ విషయంలో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటున్నామని తెలిపారు. అవసవమైనప్పుడు కేదార్ మరణ కారణాల రిపోర్టు బయటపెడతామని అన్నారు. కేదార్ మరణ కారణాల రిపోర్టు అసెంబ్లీలో పెట్టడానికి సిద్ధమేనని, తాను చర్చిస్తానంటోంది ప్రతిపక్షనేత కేసీఆర్‌తో మాత్రమేనని తెలిపారు తాను చర్చిస్తానంటోంది కేటీఆర్‌తో కాదని వెల్లడించారు.

**కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదు**

హైకోర్టు పర్యవేక్షణలో ఫోన్ ట్యాపింగ్ విచారణ జరుగుతోందని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారని అన్నారు. ప్రభాకర్‌రావుని రప్పించడంలో కేంద్రం ఏడాదిన్నర ఆలస్యం చేసిందని, రాష్ట్ర దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండని తెలిపారు రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులు ఈడీ తీసుకుందని, రాష్ట్రం నుంచి తీసుకున్న కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఈడీ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు.ప్రతిపక్షనేతగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చనని, రాష్ట్రం కోసం కేసీఆర్ పని చేస్తానంటే ఎవరూ అడ్డుకోరని అన్నారు.గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది తాను కాదని, ఛాలెంజ్ చేయడం కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే అని ఎద్దేవా చేశారు. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తి కావని అన్నారు.

**బీసీ రిజర్వేషన్లపై సీఎం :** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుపై తమకు వ్యూహం ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. 2018లో కేసీఆర్ పంచాయితీ రాజ్ చట్టంలో మార్పులు చేశారని, 50శాతం రిజర్వేషను వద్దని చట్టంలో మార్పులు చేశారని, 2014 ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23కు కుదించారని తెలిపారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని అన్నారు. ఆర్డినెన్సుపై అవగాహన లేకుండా చాలామంది మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయని,ముస్లింలకు బీసీ-ఇ గ్రూపులో రిజర్వేషన్లు ఉన్నాయని, బీజేపీ రాష్ట్రాల్లోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని చెప్పారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు ఉన్నాయని గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని అన్నారు.

## ఐసీయూలోని పేషెంట్‌పై కాల్పులు

### బీహార్‌లో గ్యాంగ్ వార్



**టి మీడియా, జూలై 17, బక్సర్ :** బిహార్‌లో గ్యాంగ్ వార్ కలకలం రేగింది. ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న వ్యక్తిని ప్రత్యర్థి గ్యాంగ్‌కు చెందిన కొందరు దారుణంగా హతమార్చారు. సినీ ఫక్కీలో తుపాకీలతో ఐసీయూలోకి వెళ్లి బాధితుడిపై కాల్పులు జరిగి అంతమొందించారు. పట్నాలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటన తాలూకు దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు చందన్ మిశ్రా ఓ క్రిమినల్. బక్సర్ జిల్లాకు చెందిన అతడు పలు హత్య కేసుల్లో నిందితుడి గా ఉన్నాడు. ఇటీవల పెరోల్‌పై విడుదలైన అతడు పరాగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా ఈ దారుణం జరిగింది. 'ప్రత్యర్థి గ్యాంగ్ అతడిపై ఈ దారుణానికి తెగబడింది. చందన్ షేరూ గ్యాంగ్ ఈ హత్య చేసి ఉంటుందని భావిస్తున్నాము. నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాము' అని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్తికేయ శర్మ తెలిపారు.ఇటీవల బిహార్‌లో పలు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. వ్యాపారి గోపాల్ ఖేమ్కా, బీజేపీ నేత సురేంద్ర కెవత్, లాయర్ జితేంద్ర మహతో హత్యలు రాష్ట్రంలో సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలో పట్నా ఆసుపత్రి హత్య తీవ్ర కలకలానికి దారి తీసింది.రాష్ట్రంలో నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూ-బీజేపీ ప్రభుత్వం విఫలమైందంటూ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బిహార్‌లో ఎవరికీ భద్రత లేకుండా పోయిందని ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్ మండిపడ్డారు. 'ప్రభుత్వ మద్దతున్న క్రిమినల్స్ ఐసీయూలోకి చొరబడి పేషెంట్‌ను హత్య చేశారు. 2005కు పూర్వం ఇలాంటి ఘటనలను చూశామా?' అని ప్రశ్నించారుఈ దారుణానికి పాల్పడిన క్రిమినల్స్‌ను వదిలిపెట్టేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా భరోసా ఇచ్చారు. లోతైన దర్యాప్తు చేపడుతున్నామని అన్నారు. ఇక రాష్ట్రంలో హింసాత్మక ఘటన నియంత్రణ కు అనేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర డీజీపీ మీడియాకు తెలిపారు. 2004కు పూర్వంతో పోలిస్తే ప్రస్తుతం నేరాల సంఖ్య తగ్గిందని తెలిపారు. తాజా ఘటనలో నిందితులు ఆసుపత్రి లోకి ప్రవేశించి ఐసీయూ వరకూ ఎలా వచ్చారో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

## బీఆర్ఎస్ కి ఎమ్మెల్సీ కవిత షాక్



**టి మీడియా, జులై 17, హైదరాబాద్ బ్యూరో :** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లకోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు.ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్ కు తాను సపోర్ట్ చేసినట్లు చెప్పారు. తనపై మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత ప్లేసులో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు ఆ పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది.

## పోలీసులను సంప్రదించకుండానే ఆహ్వానాలు

### -తొక్కిసలాటపై ప్రభుత్వం నివేదిక



**టి మీడియా, జూలై 17, బెంగళూరు :** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ సభకు పోలీసుల అనుమతి తీసుకోకుండానే ప్రజలను ఆర్సీబీ ఆహ్వానించినట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు కర్ణాటక ప్రభుత్వం నివేదిక సమర్పించింది. 2009 నాటి నగర ఉత్తర్వుల ప్రకారం, పబ్లిక్ ఈవెంట్స్?కు ముందుగా పోలీసులు నుంచి అధికారిక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆర్సీబీ కేవలం పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చింది. అనుమతి కోరలేదు. అందుకే పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పోస్టు పెట్టింది. ఆర్సీబీ జూన్? 4న సోషల్? మీడయాలో చిన్నస్వామి స్టేడియంలో జరిగే విజయోత్సవ వేడుకలకు ఉచితం ప్రవేశం ఉందని ఆహ్వానిస్తూ పలు మార్లు పోస్టులు పెట్టింది. వాటితో పాటు మరో పోస్టులో కోహ్లీకి సంబంధించిన వీడియోను పంచుకుంది. కోహ్లీ ఈ విజయాన్ని బెంగళూరు నగర ప్రజలు, ఆర్సీబీ అభిమానులతో జరుపుకోవాలని పేర్కొన్నట్లు ఉంది. దీంతో స్టేడియం సామర్థ్యానికి మించి 3లక్షల మందికిపైగా అభిమానులు హాజరుకావటంతో తొక్కిసలాట జరిగింది' అని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో కర్ణాటక సర్కార్ వెల్లడించింది.

వానకాలంలో

## వడదెబ్బ

### 8 మంది విద్యార్థినులకు అస్వస్థత



**టి మీడియా, జూలై 17,కాకినాడ:** జిల్లా జగ్గంపేట మండలం కాట్రేగుల హైస్కూల్‌లో గురువారం తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా విద్యార్థినులకు వడదెబ్బ తగిలింది . తరగతిలో ఉన్న సమయంలో ఒక్కసారిగా ఎనిమిది మంది విద్యార్థినులు వడదెబ్బకు గురై అస్వస్థతకు లోనయ్యారు. గుండె నొప్పి, చెమటలు, తల తిరగడం వంటి లక్షణాలతో డీహైడ్రేషన్‌తో కళ్లు తిరిగి పడిపోయారు.పరిస్థితిని గమనించిన టీచర్లు వెంటనే స్పందించి విద్యార్థినులను ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి జగ్గంపేట ప్రభుత్వాస్పత్రిలో, మిగిలిన ఆరుగురికి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతానికి వారంతా ప్రమాదమునుంచి బయటపడినట్లు సమాచారం. ఈ ఘటన అనంతరం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల యాజమాన్యం తాత్కాలికంగా సెలవు ప్రకటించింది. విద్యార్థులను స్వగృహాలకు పంపిస్తూ ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంది. తీవ్రమైన ఎండలు, అధిక తాపనంలో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు సరైన హైడ్రేషన్ పాటించాలన.. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. వర్షాలు కురవాల్సిన సమయంలో మండు వేసవిని తలపించేలా భగభగమండిపోతున్నా భానుడు. భానుడి సెగలు.. వేడిగాలులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు ప్రజలు. ఎండల తీవ్రతకు మధ్యాహ్నం పూట రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోతున్నాయి.

## అర్చకులకూ ఫేస్ రికగ్నైజేషన్

- ఆదేశాలు జారీ చేసిన ఆర్‌జేసీ
- ఐకాస విజ్ఞప్తితో నిలిపేసిన కమిషనర్



**టి మీడియా, జూలై 17, తిరుపతి :** ఆలయాల్లో పని చేసే అన్ని విభాగాల ఉద్యోగుల మాదిరిగానే, అర్చకులకు కూడా ముఖ ఆధారిత గుర్తింపు హాజరు (ఎఫ్‌ఆర్ఏఎస్) బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అంటూ దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్-2 (ఆర్‌జేసీ-తిరుపతి) మెమో జారీ చేయడం, దానిని నిలిపేస్తూ కమిషనర్ ఆదేశాలివ్వడం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలతోపాటు రాయలసీమ జిల్లాల పరిధిలోని అన్ని ఆలయాలు, దేవాదాయ సంస్థల్లో పని చేసే ఉద్యోగుల హాజరు నమోదుకు ఎఫ్‌ఆర్ఏఎస్ అమలు చేయాలంటూ తిరుపతి ఆర్‌జేసీ ఆజాద్ ఏప్రిల్ 23న మెమో జారీచేశారు.రెగ్యులర్ ఉద్యోగులతోపాటు ఆప్కాస్ కింద పని చేసే ఉద్యోగులు సైతం దీనిని పాటించాలని అందులో పేర్కొన్నారు. తాజాగా వంశపారంపర్య అర్చకులు మినహా, మిగిలిన అర్చకులకు కూడా ఇదే హాజరు విధానం అమలు చేయాలని, రిజిస్టర్‌లో సంతకాలను పరిగణనలోకి తీసుకోవద్దంటూ ఆర్‌జేసీ ఈనెల 3న మరో ఉత్తర్వు జారీచేశారు. దీనిపై అర్చక ఐకాస నేతలు రెండు రోజుల కిందట దేవాదాయ కమిషనర్ రామచంద్రమోహన్‌ను కలిసి ఎఫ్‌ఆర్ఏఎస్ హాజరు నుంచి అర్చకులను మినహాయించాలని విజ్ఞప్తిచేశారు. దీంతో 2017లో హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం.. అర్చకులకు రిజిస్టర్‌లో సంతకం ద్వారా హాజరునే పరిగణనలోకి తీసుకోవాలంటూ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.

**రిజిస్టర్‌లో హాజరు నమోదు**

ఈ అంశంపై దేవాదాయశాఖలో భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. అనేక ప్రధాన, ముఖ్య ఆలయాల్లోని అర్చకుల్లో కొందరు విధులకు హాజరుకాకుండా, వారిస్థానంలో ఇతరులతో పని చేయిస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. అందరు ఉద్యోగుల్లా అర్చకులకూ ఎఫ్‌ఆర్ఏఎస్ హాజరు సరైనదని చెబుతున్నారు. మరికొందరు మాత్రం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల కారణంగా వారికి రిజిస్టర్‌లో హాజరు నమోదు విధానమే అమలు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. అయితే 2017లో హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుపై పూర్తిస్థాయి తీర్పు వచ్చేలా అధికారులు దృష్టి పెట్టకపోవడం కూడా సరికాదనే వాదనను మరికొందరు వినిపిస్తున్నారు.

**క్రిమినల్ కేసుల నమోదుకు ఆదేశాలు**

కొన్ని ఆలయాల ఈవోలు అధికారిక మెయిల్ ఐడీలు, పాస్‌వర్డ్‌లను కిందిస్థాయి సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లకు ఇస్తుండటంతో ఆయా ఈవోల పేరిట నకిలీ ఉత్తర్వులు జారీ అవుతున్నట్లు బయటపడింది. తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయ సిబ్బంది కొందరు కమిషనర్, ఆర్‌జేసీ నుంచి ఐదుగురికి పదోన్నతులు కల్పిస్తూ ఆదేశాలొచ్చాయంటూ నకిలీ ఆదేశాలు సిద్ధం చేయగా, ఈవో వాటిని అమలు చేసినట్లు తేలింది. ఇటీవల ఇది బయటకు రావడంతో ఆ పదోన్నతులు రద్దుచేసి, సంబంధిత ఉద్యోగులపై క్రిమినల్ కేసుల నమోదుకు ఆదేశించారు.

మరికొన్ని ఆలయాల్లో కిందిస్థాయి సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు ఫైనాన్షియల్ ఎకౌంట్స్ విధానంలో తప్పుడు ఉత్తర్వులు ఇస్తున్నట్లు తెలిసింది. ముందస్తు ఆడిట్ జరగకుండానే జరిగిందంటూ నకిలీ ఉత్తర్వులను ఈవోల ముందు ఉంచి, ఆదేశాలు పొందుతున్నారు. తర్వాత ఆడిట్ అధికారులు ఆయా దస్త్రాలను తాము అసలు పరిశీలించనేలేదంటూ పేర్కొనడంతో నకిలీ దందాల వ్యవహారం బయటకొచ్చింది. ఇకపై ఆలయాల అధికారిక మెయిల్ ఐడీలు, పాస్‌వర్డ్‌లను ఇతరులకిస్తే ఆయా ఈవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ తిరుపతి ఆర్‌జేసీ ఇటీవల ఆదేశాలిచ్చారు.

3లో..

## కరెంట్ బిల్లుపై పేరు మార్చాలా?

### రూ.25తో ఇలా ఈజీగా ఛేంజ్?

## నాన్న ఖాతాలోకి తల్లికి వందనం డబ్బులు

### సాధించిన అక్కచెల్లెళ్లు 3లో..

## 60 ఏళ్లు దాటినా అందని సీనియర్ సిటిజన్ కార్డు

3లో..

# పేరుకే నిషేధం అమ్మకాలు బహిరంగం

## పాన్ షాప్ లో పొగాకు ఉత్పత్తులు

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :**వనపర్తి జిల్లా కేంద్రంలో రోజురోజుకు యువతకు గుట్కా పాన్ మసాలాకు బానిసై అయిపోతున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు నోట్లో గుట్కా, పాన్ మసాలా లేకుండా ఉండలేక పోతున్నారు. ప్రభుత్వం నిషేధం విధించడంతో రూ.10 గుట్కాను రూ.20 చొప్పున దుకాణాలు పాను డబ్బాల్లో యథేచ్ఛగా గుట్కా విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. చాలా మంది గుట్కా తినడంతో నోటి క్యాన్సర్ ను బారిన పడుతున్నారు. పేరుకే నిషేధం, అమ్మకాలు అంతా బహిరంగం. నిషేధాన్ని ఆసరా చేసుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. వనపర్తి జిల్లా పరిధిలోని గాంధీ చౌక్, రాజీవ్ చౌక్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, వైన్ షాప్ ముందు ఏ పాన్ షాప్ లో చూసినా పాన్ బహార్, బాబా నవరతన్, ఆర్ఆర్ పాన్ మసాలా, 24 క్యారెట్స్, సాగర్ వంటి ఎన్నో రకాల పాన్ మసాలలతో పాటు సూరజ్ జర్దా, అంబర్ ఖైనీ వంటి జర్దా విక్రయాలు జోరుగా కొనసాగు తున్నాయి. ప్రతిరోజు లక్షల్లో లావాదేవీలు జరుగు తున్నప్పటికీ అధికారుల దాడులు కొరవడం గమనార్హం.ఎప్పుడో గుర్తొచ్చినట్లుగా పోలీసులు దాడులు చేస్తున్నప్పటికీ ఇది పూర్తి స్థాయిలో లేకపోవడంతో వ్యాపారులకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది.






## నిర్వీర్యమౌతోన్న చట్టం

ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006 నిర్వీర్యమౌతోంది. ఈ చట్టం ప్రకారం గుట్కా మసాలా తయారీ, పొగాకు, నికోటిన్, ఖైనీ, ఖారా వంటి ఉత్పత్తులనూ ప్రభుత్వం నిషేధించింది. ప్రజల ప్రాణాలను హరిస్తున్న వీటన్నింటినీ నిషేధిస్తూ 2009లో ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ చట్టం




అమలుకు నోచుకోక పోవడంతో నిత్యం పొగాకు పదార్థాలు తయారు చేయడం, ఆ ఉత్పత్తులు వందల సంఖ్యలో ఉన్న హోల్‌సేల్ వ్యాపారులకు, అక్కడ్నుంచి వేలల్లో ఉన్న రిటైల్ వ్యాపారులకు చేరుతోంది. జర్దాపై నిషేధం వ్యాపారులకు రెట్టింపు లాభాలు తెచ్చిపెడుతోండగా వినియోగదారుల ఒళ్లుతో పాటు జేబులను సైతం గుల్ల చేస్తోంది.

## ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

నగరంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న జర్దా, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పదో తరగతి కూడా పాస్ కానీ యువత వీటికి అలవాటు పడి భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు. నిషేధానికి పూర్వం ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం సమకూరేది. నిషేధం అనంతరం విక్రయాలు తగ్గకపోగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో భారీగా గండి పడుతోంది. ఇప్పటికైనా పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## పేరుకే జరిమానాలు

ప్రభుత్వ కార్యాలయాల నందు పొగ త్రాగుట, పాన్ గుట్కా నమ్ములి ఉమ్మి వేసిన జరిమానా అని గోడల మీద రాయడమే తప్ప ఎక్కడ కూడా పాటించడం లేదు. ప్రభుత్వ కార్యాలయం నందు విచ్చలవిడిగా పాన్ గుట్కా నమలి ఉమ్మి వేసిన ఒకరుకి కూడా జరిమానాలు విధించిన దాఖలాలు లేవు.

# సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత ఆసరా

**-డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :** ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి, సీఎంఆర్ఎఫ్ 84 చెక్కులను 28,21,500 /-రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు.



ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ కమర్ మియా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సమద్ మియా,ప్లీడర్ కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, శంకర్రావు, పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అనీష్ , గట్టు మన్యం, రోహిత్, రాగి అక్షయ్, ఇర్ఫాన్ ,రాగి వేణు, వెంకటేశ్వర్ రెడ్డి, మణిగిల్ల బాల్ రాజు, గోవింద్, రాములు, బాలచందర్, సహదేవుడు ,అబ్దుల్లా ,గోవర్ధన్, ఆనంద్ ,నందిమల్ల సందీప్, గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారం కోసం ఒత్తిడి

## ఒప్పుకోలేదనీ హత్య

**టి మీడియా, జూలై 17,రాజోలు:** వారిద్దరి కులాలు, మతాలు వేరు వేరు. అయినా పెద్దలను కాదని ప్రేమించుకున్నారు. అనక ఓ అద్దె ఇల్లు చూసుకుని కలిసి ఉంటున్నారు. కొన్నాళ్లు బాగానే ఉన్నా.. ఆ తర్వాత ఇద్దరి మధ్యా మనస్పర్ధలు రాసాగాయి. ఈ క్రమంలో ప్రియుడి నీచ బుద్ధి బయటపడింది. వ్యభిచారం చేసేందుకు ప్రియురాలిపై ఒత్తిడి తీసుకొచ్చాడు. ఆమెఅంగీకరించకపోవడంతో కత్తితో దారుణంగా పొడిచి హత్య చేశాడు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం బి.సావరం సిద్ధార్థ నగర్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాజోలు మండలం బి.సావరం సిద్ధార్థ నగర్‌కు చెందిన షేక్ షమ్మ (22) అనే యువకుడితో ఒలేటి పుష్ప(22) పరిచయం ఏర్పడింది. వీరి పరిచయం కాస్తా ప్రేమగా మారడంతో.. గత కొంతకాలంగా బీ .సావరం గ్రామంలో ఇల్లు అద్దెకి తీసుకొని సహజీవనం సాగిస్తున్నారు. అయితే కొంత కాలం సవ్యంగానే ఉన్నప్పటికీ.. క్రమంలో మనస్పర్ధలు రాసాగాయి. ఈ క్రమంలో బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ప్రియురాలు పుష్పను షేక్ షమ్మ వ్యభిచారం చేయడానికి నా వెంట రావలని కోరాడు. ఇందుకు పుష్ప



నిరాకరించింది.దీంతో కోపోద్రిక్తుడైన షేక్ సమ్మ.. పుష్పను దారుణంగా చాకుతో పొడిచి హత్య చేశాడు. ఈ ఘటనలో అడ్డు వచ్చిన పుష్ప తల్లి గంగను, సోదరుడునీ కూడా షేక్ షమ్మ గాయపరిచి పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దీనిపై కేసు నమోదు చేసి నిందితుడు షేక్ షమ్మ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# జ్ఞాన నిధి కేంద్రాలు గ్రంథాలయాలు

**-డిజిటల్ లైబ్రరీని ప్రారంభించినఎంపీ, ఎమ్మెల్యే**

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :** ప్రతి వ్యక్తికి గ్రంథాలయాలు జ్ఞాన నిధి కేంద్రాలుగా ఉపయోగ పడతాయని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్లైబ్రరీనివార ంప్రారంభించారు. మారుతున్న కాలానుగుణంగా ఆధునికతను అందిపుచ్చుకునే రీతిలో ఈడిజిటల్లైబ్రరీని ఏర్పాటు చేశారని ఇందులో చదవడంతోపాటు వినటంకూడాజరుగుతుందన్నారు.ఈ ఆధునిక గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువత సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్ల చైర్మన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పా ల్గొన్నారు.




# డీకే అరుణకు శుభాకాంక్షలు

**టీ మీడియా ,జులై 17 ,ఆత్మకూరు** :హైదరాబాద్ భారత ఆహార సంస్థ కార్యాలయం లోతెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా చైర్ పర్సన్ గా బాధ్యతలు తీసుకున్న పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ కు శుభాకాంక్షలు తెలియజేసినబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డ్రా.బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, ఆత్మకూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సూరి, కంబాల పురం రాము, ఆనంద్ మైనార్టీ నాయకులు సమద్, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.





# డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ పాషా గత నెల 28వ తారీకు గుండె నొప్పితో మరణించాడు.కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబానికి తీవ్ర శోకం మిగిలింది. ఆర్థిక పరమైన ఇబంధులు కూడా వచ్చాయి.వనపర్తి జిల్లా ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ వాళ్లు కృతిక హాస్పిటల్ యజమాన్యానికి విషయం తెలుపగా వారు పాషా కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50000/- వేల రూపాయలు అందజేయడం జరిగింది.

# అభివృద్ధి సూచికపై అవగాహన

**టి మీడియా, జూలై 17,మందమర్రి :** మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గల సమావేశపు మందిరంలో గురువారం ఎంపీడీఓ ఎన్.రాజేశ్వర్ ఆధ్వర్యంలో మండల పంచాయతీ అభివృద్ధి సూచికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ అభివృద్ధి సూచికల్లో భాగంగా గ్రామీణాభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అమలులో భాగంగా తీసుకున్న సూచికలు, ప్రశ్నావళులు, డేటా సేకరణ, ఆ డేటా అప్‌లోడ్ ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని కాపాడాలి

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :** మై భారత్,నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వడిగ్రీకళాశాల (నర్సింగయపల్లి) లో "ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా గురువారం తల్లి పేరు మీద మొక్కలు నాటడం జరిగింది.ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది




# యువకుడు దారుణ హత్య

**-కత్తులతో పొడిచి చంపిన దుండగులు**

**టి మీడియా, జూలై 17,వెల్గటూర్ :**మండల కేంద్రంలో పెద్ద వాగు బ్రిడ్జి దగ్గర నడిరోడ్డుపై యువకుడిపై మూకుమ్మడిగా దాడి చేసి కోటిలింగాల రోడ్డుకు పాత వైన్స్ వెనకాలకు తీసుకెళ్లి విచక్షణారహితంగా దాడి చేసి కత్తులతో పొడిచి హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం.. వెల్గటూర్ మండలంలోని కిషన్ రావుపేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేష్ (35) అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయితో ప్రేమ వ్యవహారం గత కొన్ని రోజుల నుంచి కొనసాగుతుంది. ఈ క్రమంలో ఎన్నోసార్లు పంచాయతీలు, కేసులు అయినప్పటికీ వారిలో మార్పు రాలేదు. గురువారం ఉదయం మృతుడు అమ్మాయి ఇంటికి వెళ్లి గొడవ చేశాడని తెలిసింది.ఈ క్రమంలో మృతుడి బంధువులు అతనిని వెంబడించి దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం. సంఘటన స్థలానికి ధర్మపురి సీఐ రామ నరసింహారెడ్డి ఇతర పోలీసులు చేరుకొని పంచనామా నిర్వహించారు. హత్యకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-డాక్టర్ రుబీనా**

**టి మీడియా, జూలై 17,భీమదేవరపల్లి:** గర్భిణులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వంగర ప్రభుత్వ వైద్యాధికారి రుబీనా తెలిపారు. గురువారం వంగర ప్రభుత్వ దవాఖానలో గర్భిణులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆషాడం సందర్భంగా మహిళలు చేతులకు గోరింటాకు వేసుకోవడం పరిపాటి అన్నారు. అయితే ప్రెగ్నెన్సీ సమయంలో మార్కెట్‌లో దొరికే కెమికల్ మెహందీ, హెయిర్ డై వంటి ప్రమాదకరమైన రసాయనాలతో కూడినవి వాడటం వల్ల చర్మ సంబంధ సమస్యలు, అలర్జీలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు సహజ సిద్ధమైన హెర్బల్ గోరింటాకునే వాడాలని సూచించారు. అనంతరం గర్భిణులు ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వాణి, ఏఎన్ఎం స్వరూప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



# స్వయం ఉపాధి పై ప్రభుత్వం దృష్టి

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :** నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని అటు ప్రభుత్వ ఉద్యోగ కల్పన కోసం ఇటు స్వయం ఉపాధి కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారి అర్హతకు తగ్గ ఉపాధిని కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని వారు తెలిపారు.వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని ఇక్కడ నైపుణ్యాలను బట్టి ప్రతి ఒక్కరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఇక్కడ శిక్షణ పొందవచ్చునని వారు సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్ల చైర్మన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# గవర్నర్‌ను కలిసిన పోలీస్ కమిషనర్

**టీ మీడియా,జూలై 17, సిద్దిపేట క్రైమ్:**తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ గురువారం జిల్లాలోని కోహెడ మండలంలోని పర్యటన భాగంగా ముందుగా సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకోగానే పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ,ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. తదనంతరం గవర్నర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.



# సీడ్ పత్తి రైతులకు న్యాయం చేయాలి.

**- కలెక్టరేట్ ఎదుట కర్షకుల ధర్నా**

**టి మీడియా, జూలై 17,జోగులాంబ, గద్వాల** : సుమారు నాలుగు దశాబ్దాలుగా నడిగడ్డలో రైతులు పత్తి సీడ్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. రైతులకు విత్తనాలు ఇచ్చిన కంపెనీలు , సీడ్ అర్గనైజర్లు కోట్లరూపాయలకు పడగలెత్తారు. కానీ రైతులు మాత్రం పత్తి చేనుకు వాడే మందులు తాగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కారణం రైతులను విత్తన కంపెనీలు, ఆర్గనైజర్లు కలిసి నిలువు దోపిడి చేస్తున్నారు. ఈతంతుగత40ఏళ్లుగాకొనసాగుతున్నది.వీరిదోపిడీ ఈమధ్యమరీ ఎక్కవయింది. రైతులతో కంపెనీలు విత్తనాలు ఇచ్చే సమయంలో చేసుకున్న అగ్రిమెంటును పక్కనపెట్టి పండిన పంటలో 2క్వింటాలు మాత్రమే కొంటామని చెబుతున్నారు. రైతులు పంట వేసి ఇప్పటికే రెండనెలలైంది. మధ్యలో కంపెనీలు మాట మార్చి మోసం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీడ్ పత్తి కంపెనీ దోపిడికి నిరసనగా గురువారం జోగులాంబ కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీతోపాటు పాలమూరు అధ్యయన వేదిక, నడిగడ్డ హక్కుల పోరాట సమితి, బీజేపీ, సీపీఎం పార్టీలు ఈ ధర్నాకు మద్దతు తెలిపాయి. రైతులతో సీడ్ కంపెనీలు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ధర ఇచ్చి మొత్తం పంటను కొనేటట్లు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ధర్నాకు మద్దతు ప్రకటించిన నేతలు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.






# దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా ,జులై 17 ,ఆత్మకూరు:** ఆత్మకూరు మండల కేంద్రంలో జీవీర్ కన్వెన్షల్ హాల్ లో బి.ఆర్.యెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బి.ఆర్.యెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం కి ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసి అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉంటానని స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాలముందుకు తీసుకొని వెళ్లాలని కార్యకర్తలకు ఎన్నికలో బి.ఆర్.యెస్ పార్టీ సత్త చాటాలని అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కోసం కృషి చేసిన వ్యక్తులకె టికెట్స్ ఇప్పించి స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా రెపరేపాలాడలని కార్యకర్తలకు భరోసా ఇచ్చినా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, చిట్టెం సుచరితమ్మ. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే

**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో మార్నింగ్ వాక్ చేసి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే. కాంగ్రెస్ పార్టీ అంటేనే వెనకబడిన ప్రాంతాలు, గల్లీల అభివృద్ధిని కోరుకునేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మార్నింగ్ వాక్ చేశారు. వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగ క్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు. మార్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం అని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, లక్కాకుల సతీష్,పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## నాన్న ఖాతాలోకి తల్లికి వందనం డబ్బులు

### - సాధించిన అక్కచెల్లెళ్లు -



**టి మీడియా, జులై 17, తూర్పు గోదావరి :** తూర్పు గోదావరి జిల్లాలో తల్లికి వందనం డబ్బులు నాన్న ఖాతాలో వేయాలని ఇద్దరు అక్కాచెల్లెళ్ల వినతిపై అధికారులు స్పందించారు. వీరికి అందించే తల్లికి వందనం నగదును తండ్రికి జమచేసేలా ఏర్పాట్లు చేశారు. వివరాల్లోకి వెళ్తే జిల్లాలోని సీతానగరం మండలం బొబ్బిల్లంకకు చెందిన చిత్రపు సంధ్యన, చిత్రపు సునైనా అక్కాచెల్లెళ్లు. అదే గ్రామంలో వారు ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతులు చదువుతున్నారు. కొన్ని కారణాలతో తల్లి విడిపోయి తమను తండ్రి వద్ద విడిచిపెట్టిందని అయితే ప్రభుత్వం అందించే 'తల్లికి వందనం' నగదు వారి తల్లి ఖాతాలో పడుతోంది. అమ్మ ఆ డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో చదువుకునేందుకు ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

### అమ్మ ఖాతాలో పడుతున్న డబ్బులు

కాలు పని చేయకపోయినా నాన్న అబ్బులు ఉపాధి పనులకు వెళ్లి తమ ఇద్దర్నీ చదివిస్తున్నట్లు ఆ అక్కాచెల్లెళ్లు పేర్కొన్నారు. గత ఐదేళ్ల నుంచి అమ్మఒడి, తల్లికి వందనం నగదు అమ్మ ఖాతాలో పడుతున్నందున ఆమె డబ్బులు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ బడిలో మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, దుస్తులు లాంటివి ఇవ్వడం వల్ల చదువుకుంటున్నట్లు తెలిపారు. వర్షం వస్తే నీరు కారిపోయే పాకలో ఉంటూ చదువుతున్నామని వివరించారు. తల్లికి వందనం నగదు ఇస్తే తమ చదువుకు సంబంధించిన అవసరాలు తీర్చుకుంటామని వేడుకున్నా అమ్మ వినడం లేదని ఆ అక్కాచెల్లెళ్లు వాపోయారు. తల్లి పేరున ఉన్న ఖాతా నిలిపివేసి మమ్మల్ని చూసుకుంటున్న నాన్న పేరున పథకం ఇవ్వాలని అర్జీలో విజ్ఞప్తి చేశారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వీళ్లు అర్జీ ఇవ్వడంతో పాటు సీతానగరం పోలీస్? స్టేషన్‌కు వెళ్లి మరో వినతిపత్రం అందించారు.

### తండ్రి ఖాతాలో పడేలా చర్యలు

అయితే దీనిపై స్పందించిన అధికారులు వచ్చే ఏడాది అక్కచెల్లెళ్లలో ఒకరు 10వ తరగతి, మరొకరు ఇంటర్ ప్రథమ సంవత్సరంలోకి వెళ్తారని వీరికి అందించే ఆ నగదును తండ్రి చిత్రపు అబ్బులుకు జమచేసేలా ఏర్పాట్లు చేశామని ఎంఈవో కె.స్వామినాయక్ తెలిపారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నతాధికారుల ఆదేశాలపైనే జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ లాగిన్‌లో మాత్రమే మార్పు చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ ఏడాది ప్రభుత్వపరంగా వచ్చిన పథకాలను అందిస్తూనే ఇతరత్రా సాయం చేసే అంశాలను పరిశీలించాల్సిందిగా ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణను ఆదేశించామని స్వామినాయక్? తెలిపారు.

## కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి



**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర పశు సంవర్ధక మత్స్యశాఖ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా వనపర్తి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని ఆహ్వానించి సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మంత్రి జి మధుసూదన్ రెడ్డి జిల్లా కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం ఎఐసిసి కార్యదర్శి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ మంత్రి పెద్దలు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది . స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కావలసిన అంశాలపై చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, ఏ జి పి మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్, ఎండి బాబా పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగి వేణు కొండన్న గోవర్ధన్ సహదేవుడు జానంపేట నాగరాజు వెంకటేశ్వర రెడ్డి రాగి అక్షయ్ ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ వాకిటి బాలరాజు విజయ్ గౌడ్ రాములు రామరాజు రమేష్ బి విష్ణుచీర్ల రాజేష్ నందిమల్ల సందీప్ రాములు అబ్దుల్లా పిట్టల శ్రీను బజార్ లక్ష్మయ్య ధరపోగు శివ తదితరులు ఘనంగా సన్మానించడం జరిగినదిలి

## వ్యాపారవేత కుటుంబాన్ని పరామర్శిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, జులై 17, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత ఫరీద్ షాప్ మరణించిన విషయం పట్టణ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఫరీద్ షాప్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఫరీద్ షాప్ లేని బాధ నుంచి త్వరగా కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వాళ్ళు టీపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్ మియా, వనపర్తి పట్టణ మైనార్టీ సీనియర్ నాయకులు అక్తర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా,వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అనీష్, వనపర్తి జిల్లా కోర్ట్ ప్లీడర్ కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి ,రాగి వేణు, మెట్టపల్లె రాములు , నందిమల్ల సందీప్, పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ ఉత్తమ ర్యాంక్

**-సాధించిన రామగుండం**



**టీ మీడియా,జూలై 17,గోదావరిఖని :** కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ర్యాంకుల్లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించిది. దేశవ్యాప్తంగా 4589 పట్టణాలతో పోటీ పడి 216 వ ర్యాంకు సాధించడం విశేషం అలాగే తెలంగాణ రాష్ట్రం లోని 143 మునిసిపాలిటీలలో 28వ స్థానంలో నిలిచిది. ఈ ఏడాది మల్కాపూర్ వద్ద నిర్మించిన ఎఫ్ సి టి పి ఉపయోగంలోకి తీసుకు రావడంతో,రామగుండం నగర కు ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ హెూదా దక్కిది. రామగుండం నగరం మెరుగైన ర్యాంకు సాధించడానికి ఈ హెూదా తోడ్పడింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదలకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించడానికి కృషి చేసిన అధికారులు,సిబ్బందిని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) కమిషనర్ ఎఫ్ఎసి జె.అరుణ శ్రీ అభినందించారు.

## 60 ఏళ్లు దాటినా... అందని సీనియర్ సిటిజన్ కార్డు

- జారీలో తీవ్ర జాప్యం
- ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు

**టి మీడియా, జులై 17, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో 60 సంవత్సరాలు దాటిన పురుషులు, 58 సంవత్సారాలు పైబడిన మహిళలకు సీనియర్ సిటిజన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తుంది. ఎలాంటి రుసుము లేకుండా పొందే ఈ కార్డు వృద్ధులకు కల్పతరువు లాంటిది. దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్ కార్డు చెల్లుబాటు అవుతుంది. ముదిమి వయసులో కన్నబిడ్డల నుంచి నిరాదరణకు గురైనవారికి, ఎలాంటి ఆధారం లేని అనాథ వృద్ధులకు ఆశ్రమాల్లో సేవలు పొందేందుకూ అవసరం అవుతుంది. దేశవ్యాప్తంగా కార్డుల జారీ నిరాటంకంగా కొనసాగుతున్నా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇటీవల జీహెచ్ఎంసీ ప్రజావాణిలోనూ సీనియర్ సిటిజన్ కార్డుల సమస్యను పరిష్కరించాలంటూ అర్జీలు వచ్చాయి. ఈ కార్డుల జారీలో జాప్యం వద్దని బల్దియా కమిషనర్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు.

**ఏపీలో ఉంది ఇక్కడ లేదు :** కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేదని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అంటున్నారు. మాన్యువల్‌గా అయితే చిరునామా ఎక్కడైతే ఉంటుందో అక్కడి మండల, జిల్లా ప్రభుత్వ ఆఫీసుల్లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడు వయోధికులకు అవగాహన పెరగడంతో మీ సేవ కేంద్రాలను ఆశ్రయించి నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్?లో మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో సీనియర్ సిటిజన్ కార్డులను ఉచితంగా జారీ చేస్తున్నారు.

### కార్డులతో ఎన్నో ప్రయోజనాలు

సంక్షేమ పథకాలు సులభంగా పొందొచ్చు. వయసు ధ్రువీకరణకు ఆధార్, ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలు చూపాల్సిన అవసరం లేదు. ఆర్టీసీ బస్సు టికెట్‌లో 25 % రాయితీ వస్తోంది. కేసుల విచారణలో కోర్టులు ప్రాధాన్యం ఇస్తాయి. సీనియర్ సిటిజన్స్?కు బ్యాంకుల్లో ప్రత్యేక వరుస ఉంటుంది. పన్ను మినహాయింపులూ ఉంటాయి. ఏబీ-పీఎంజేఏవై అదే పరిస్థితి.

### ఏడాదికి రూ.5 లక్షల వైద్య సాయం

వృద్ధులకు ఆరోగ్య భరోసాను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం (ఏబీ-పీఎంజేఏవై) 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' పథకాన్ని ప్రారంభించింది. వార్షిక సంపాదనతో సంబంధం లేకుండా 70 సంవత్సరాలు పైబడిన వారికి రూ.5 లక్షల బీమా అందిస్తారు. సీనియర్ సిటిజన్ కార్డు పొందినవారికి సంవత్సరానికి కనీసం రూ.5 లక్షల వైద్య సాయం వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్డుల జారీ లేకోపోవడంతో ఆ అవకాశాన్ని కోల్పోతున్నారు.

### పన్ను మినహాయింపులు

60 సంవత్సరాలు పైబడిన వారికి రూ.3 లక్షల వరకు, 80 ఏళ్లు పైబడిన వారికి రూ.5 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు లభిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై 80సీ సెక్షన్ కింద పన్ను తగ్గింపు ఉంటుంది. సీనియర్ సిటిజన్లకు వడ్డీ రూపంలో వచ్చే ఆదాయంపై రూ.లక్ష వరకూ టీడీఎస్ మినహాయింపు పరిమితి వర్తిస్తుంది. వెబ్‌సైట్‌లో ఫ్యామిలీ కార్డు వరకు అప్లికేషన్ వెళ్తున్నా కార్డు డౌన్‌లోడ్ చేస్తుంటే 'ఎర్రర్' వస్తుందని మీ సేవ నిర్వాహకులు అంటున్నారు.

### ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అనేక దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. వృద్ధులకు సంబంధించిన మొత్తం సమాచారం డిజిటలీకరణ పూర్తికాకపోవడంతో సీనియర్ సిటిజన్ కార్డుల జారీలో జాప్యం జరుగుతోందని ఓ జీహెచ్ఎంసీ ఉన్నతాధికారి ఒకరు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఇదే పరిస్థితి. మలి వయసులోనూ కార్డు కోసం కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఎన్ని సార్లు ఆఫీస్?లకి వెళ్లినా కార్డు మంజూరు చేయకపోవడంతో వృద్ధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.




## కరెంట్ బిల్లుపై.. పేరు మార్చాలా?



### ● రూ.25తో ఇలా ఈజీగా ఛేంజ్

**టి మీడియా, జులై 17, హైదరాబాద్ బ్యూరో :** రాజశేఖర్ నాగోల్‌లో 5 ఏళ్ల క్రితం ఒక ఫ్లాట్?ను కొనుగోలు చేశారు. అప్పుడే రిజిస్ట్రేషన్ కూడా జరిగింది. విద్యుత్తు బిల్లుపై యజమాని పేరు మార్చుకోకపోవడం వల్ల (టైటిల్ ట్రాన్స్‌ఫర్) ఇటీవల వరకు బిల్డర్ పేరు మీదనే బిల్లు వచ్చింది. పేరు మార్చుకోవడం పెద్ద ప్రక్రియగా భావించి ఇన్నాళ్లూ వదిలేశారు. గత నెలలో ఇందుకు అవసరమైన పత్రాలు సమర్పించడంతో రోజుల వ్యవధిలోనే టైటిల్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ పూర్తయింది. గోపాల్ ఇటీవలే కొత్త ఫ్లాట్‌లోకి దిగారు. టైటిల్ ట్రాన్స్‌ఫర్ కోసం పలుమార్లు ఆఫీస్? చుట్టూ తిరగాల్సి వస్తుందని బ్రోకర్‌ను సంప్రదించి రూ.మూడు వేలు ఇచ్చారు. వాస్తవంగా విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సింది రూ.25 మాత్రమే అని మీకు తెలుసా?

### ఇద్దరి పేరున ఉంటే

ఫ్లాట్ భార్యాభర్తల పేరు మీద ఉన్నట్లయితే విద్యుత్? బిల్లును సాధారంగా ఎవరో ఒకరి పేరుపై మార్చుకునేందుకు దరఖాస్తు చేస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లోనే రెండో వ్యక్తి ఎన్వోసీ ఇవ్వాలి. రూ.10ల నాన్ జ్యుడీషియల్ బాండ్ పేపరుపై ఎన్వోసీ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ఫార్మాట్ (నమూనా) సైతం ఆన్‌లైన్‌లో ఉంది. ఇంటి యజమాని చనిపోయిన సందర్భంలో డెత్? సర్టిఫికెట్ (మరణ ధ్రువీకరణ పత్రం) వారి వారసులు వారసత్వ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి పేరు మార్చుకోవచ్చు అని విద్యుత్తు అధికారులు వివరించారు. అవసరమైన ఈ డాక్యుమెంట్లన్నీ అప్‌లోడ్ చేశాక అప్లికేషన్ ఫీజు రూ.25 ఆన్‌లైన్‌లోనే చెల్లించే వెసులుబాటును కల్పించారు. ఇంత సులభమైన ప్రక్రియ ఉండగా, చాలా మంది దళారుల (మధ్యవర్తుల) మాటలు నమ్మి రూ.వేలల్లో సమర్పించుకుంటున్నారు.

### ఇలా చేసుకోవాలి

టీజీఎస్పీడీసీఎల్ వెబ్‌సైట్‌ను సందర్శిస్తే 'కన్స్యూమర్ సర్వీసెస్'పై నొక్కితే పలు సేవలు కన్పిస్తాయి. అందులో సర్వీస్ రిక్వెస్ట్ విండోపై క్లిక్ చేయాలి. పవర్?? బిల్లుపై ఉండే యూనిక్ సర్వీస్ నెంబరు, మొబైల్ నెంబరు ఇస్తే ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయగానే అక్కడ అందించే సర్వీసులు కన్పిస్తాయి. వాటిలో టైటిల్ ట్రాన్స్‌ఫర్, అడ్రస్? మార్పు, అదనపు లోడు, లైన్ల మార్పు, కేటగిరి మార్పు వంటివి ఉంటాయి. టైటిల్ ట్రాన్స్‌ఫర్‌పై క్లిక్ చేసి అవసరమైన మూడు డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలి. కరెంట్? బిల్లుపై పేరు మార్చడం కోసం దరఖాస్తు చేసుకునేందుకు పైన వివరించిన డాక్యుమెంట్లు మీ వద్ద ఉంచుకోండి. టీజీఎస్పీడీసీఎల్? వెబ్?సైట్?లో తగిన వివరాలను నమోదు చేయండి. విద్యుత్ ?శాఖ వారు మీ వివరాలన్నీ పరిశీలించి, అన్ని సరిగా ఉన్నట్లయితే మీ బిల్లుపై పేరును మార్పు చేస్తారు.

### ఈ మూడు చాలు

రిజిస్టర్డ్ సేల్ డీడ్/గిఫ్ట్ డీడ్, వ్యక్తిగత గుర్తింపు పత్రం(ఏదైనా ఐడీ), రూ.100 నాన్ జుడీషియల్ స్టాంప్ పేపరుతో కూడిన ఇండెమ్నిటీ బాండ్?ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. బాండ్?కు సంబంధించిన ఫార్మాట్ కూడా అక్కడే ఉంటుంది. ఆ నమూనాను డౌన్‌లోడ్ చేసుకుని అందులో ఉన్న విధంగా సమర్పించాల్సి ఉంటుంది. గుర్తింపు పత్రం జేపీజీ/పీఈజీ ఫార్మాట్?లో ఉండాలి. వీటి సైజు 100కేబీ లోపు, ఇండెమ్నిటీ బాండ్ పీడీఎఫ్ రూపంలో 500కేబీ లోపు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ పీడీఎఫ్ 5 ఎంబీ లోపు సైజు ఉండేవిధంగా జాగ్రత్త తీసుకోవాలి. అన్ని డాక్యుమెంట్లపై సంతకం తప్పనిసరి. ఆ తర్వాతే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

## ఉర్సు ఉత్సవలలో పాల్గొన్న మంత్రి



**టీ మీడియా ,జులై 17, ఆత్మకూర్ :** ఆత్మకూరు లోని హజ్రత్ సయ్యద్ షా సాహెబ్ దర్గా 20వ ఉర్సు ఉత్సవలలో పాల్గొన్న మంత్రి శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి. అనంతరం దర్గ షరీఫ్ లో పూలు సమర్పించ ప్రతేక ప్రార్ధనలు చేశారు. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకులు రహిమతుల్లా, టౌన్ ప్రెసిడెంట్ నల్గొండ శ్రీనివాసులు, అజమతుల్లాహ్, తులసిరాజ్ , జమాల్, జుబైర్, ఏక్బాల్ బిన్ సాయిడ్, మాకబుల్ బిన్ సాయిడ్, ఫెరోజ్ బిన్ సాయిడ్, ఫయాజ్ బిన్ సాయిడ్, అర్షద్, అబ్దుల్, శాలం,దర్గ షరీఫ్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా తాండ్ర సదానందం



**టీ మీడియా,జులై 17,పెద్దపల్లి :** జిల్లా సిపిఐ కార్యదర్శిగా మూడవసారి తాండ్ర సదానందం బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి పార్టీ అధినాయకత్వం,జిల్లా కార్యవర్గ సభ్యులు మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను స్వీకరించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన తాండ్ర సదానందం శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**టీ మీడియా జులై 17,%-%ఆదిలాబాద్ :** జల్సా లకు అలవాటు పడి ముఠాగా ఏర్పడి మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులుగా గల అంతరాష్ట్ర దొంగల ముఠాను ఆదిలాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బేల మండల కేంద్రానికి చెందిన మోటర్ మెకానికల్ సుమిత్, మరో మైనర్, షకీల్‌తో పాటు మహారాష్ట్రకు చెందిన దాని కృష్ణతో ముఠాను ఏర్పాటు చేశారు. ముఠా సభ్యులు ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో 12 మోటార్ సైకిళ్లను దొంగతనం చేశారని వివరించారు. ఈనెల 17న జైనథ్ లక్ష్మి నారాయణ ఆలయం ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని దొంగలించారంటూ రమేష్ అనే వ్యక్తి జైనథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జైనథ్ మండలం దీపాయిగూడ ప్రాంతంలో రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆపకుండా పారిపోయారు. వీరిని వెంబడించి పట్టుకుని విచారించగా మోటార్ బైకుల దొంగతనం బయటపడింది. దొంగతనం వాహనాలను కొనుగోలు చేసిన స్క్రాప్ వ్యాపారులు షేక్ ఇబ్రహీం, అబ్రార్ ఖాన్ తో పాటు మెకానిక్ సాయిలుపై కూడా కేసు నమోదు చేశామని ఎస్పీ వెల్లడించారు. ముఠా సభ్యుల నుంచి పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలి...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**





**టీ మీడియా,జూలై 17,గోదావరిఖని :** పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,అంగన్వాడీ కేంద్రం,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పోట్యాల గ్రామంలోని ఎంపిపిఎస్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గోలివాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని,ఎక్కడా గడ్డి, పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త వహించాలని,పాఠశాలల్లోని పిల్లలకు విష జ్వరాలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని,రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి అవసరాలు లేకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని,వాటిని వెను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మద్దిరాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అంతర్గాం ఎంపిడిఓ వేణుమాధవ్,ఈఈ హౌసింగ్ రాజేశ్వర్,డీఈ హౌసింగ్ దస్తగిరి, డీఈ పంచాయతీ రాజ్ అప్పల్ నాయుడు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీకి ప్రతిష్టాత్మక అవార్డు



**టి మీడియా, జులై 17, హైదరాబాద్ బ్యూరో :** పునరుత్పాదక విద్యలో ఉస్మానియా యూనివర్సిటీకి ప్రతిష్టాత్మక ఏసీఈ అవార్డు వరించింది. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ సర్క్యులర్ ఎకానమీ ప్రత్యేక అందించే ఈ అవార్డును 2025 సంవత్సరానికి గాను ఓయూకు ప్రకటించారు. వనరులను పునర్వినియోగం చేసుకోవటం ద్వారా ఓయూ ఈ అవార్డునుకైవసంచేసుకుంది. పునరుత్పాదనలో అభ్యాస పాఠ్యాంశాల రూపకల్పన, అంతర్గత అధ్యయనాలు, సమగ్ర సర్క్యులర్ ఎకానమీ పరంగా విశ్వవిద్యాలయం చేపట్టిన వినూత్న ప్రయత్నాలను ప్రత్యేకంగా ప్రశంసించింది. ఈ సందర్భంగా ఓయూ బయో డైవర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసులును వర్సిటీ ఉన్నతాధికారులు అభినందించారు. ప్రతి రోజూ రెండు టన్నుల ఆహార వ్యర్థాలను ఓయూలో బయో గ్యాస్‌గా మార్చి, లేడీస్ హాస్టల్‌కు గ్యాస్ అందిస్తున్నారు. ఇదే సమయంలో వెలువడే బయోస్లరీ వర్ధక ఎరువును విశ్వవిద్యాలయ గార్డెన్‌లలో వినియోగిస్తున్నారు. ఈ బయో గ్యాస్ ప్లాంట్‌ను కేపీఎంజీ, సాహస్, ఏఈఎస్ సౌజన్యంతో ఓయూలో ఏర్పాటు చేశారు. ఈనెల 31న గురుగావ్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో ఈ అవార్డును అందజేయనున్నారు.